"తొందరేం లేదు. బాగా ఆలోచించుకొనే చెప్పు" మృదువుగా అన్నాడతను.

తర్వాత అంతా నిశ్శబ్దం.

టేబుల్ మీద వున్న పేపర్ వెయిట్‌నే చూస్తోందామె బంధించబడిన రంగుల ప్రపంచంలా కన్పించింది.

గుండెలో భావాలకనుగుణంగా, సన్నగా వణుకుతున్న వేలికొసర్లు— ఆవేశంతోనో మరి నిస్సహాయత నిండిన ఆయాసంతోనో.

తెల్లని పాలభాగాన మెల్లగా అలముకొంటున్న స్వేద బిందువులు—

గమనిస్తుందేగానీ ఈ లోకం, నువ్వెంత నైతికంగా దిగజారావో పట్టించుకోదే? అయినా నైతిక విలువలు మనసుకేగానీ, శరీరానికి కాదు".

"ఆలోచించుకో..." అనునయంగా చెప్తున్న అతను, ఆమె ఓ క్షణం కళ్ళెత్తి సూటిగా చూసేసరికి చటుక్కున చూపులు తిప్పుకున్నాడు.

"అవకాశాలు రాకపోవడం దురదృష్టమయితే, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకోలేని వారు ఇంకా దురదృష్టవంతులు... తర్వాత నీ యిష్టం"—

చెప్పవలసింది చెప్పేసి తాపీగా బయటకు నడుస్తున్న అతను, సాక్షాత్తూ ఆమె భర్త!

★★★

ముగ్గురు అన్నల ముద్దుల చెల్లెలు ఆమె — చాలా గారాబంగా పెరిగింది. అద్భుతమైన సౌందర్యంతో మెరిసిపోయే ఆమెను ఆమె అన్నలు కంటికి రెప్పలా కాచుకొన్నారు.

ఆమైతే ఎవ్వరివంకా కన్నెత్తి చూసేది కాదుగానీ/

# ఎడారిలో కోయిల

శ్రీపాద సీతారమ్య

"అటుచూడు"— అతని గొంతు విని కిటికీలోంచి బయటకి చూసిందామె—

సూర్యకిరణాలు పడి మెరుస్తున్న మారుతీ థౌజండ్—

"నువ్వు ఒప్పుకుంటే ఇలాంటివి చాలా కొనొచ్చు — బంజారాహిల్స్‌లో మొన్న వెళ్తుంటే చాలా బాగుందన్నావే అలాంటి బిల్డింగ్‌లు కూడా మన స్వంతం చేసుకోవచ్చు— ఆ... మర్చేపోయా చిన్నప్పటినుంచీ నీకో కోరిక వుందన్నావా... అదే విమానంలో ప్రయాణం చేయడం — అదో లెక్క కాదు ఇంక — ఇంకా చాలా చాలా గగనం అనుకొన్నవి గుప్పిట్లో చూసుకోవచ్చు — ఏమంటావ్?" మంద్రస్థాయిలో వినిపిస్తోంది అతని గొంతు.

"చూడూ 'శీలం' అనే రెండక్షరాల ఈ పదంకోసం, రెండు క్షణాలు కళ్ళు మూసుకుంటే . పోయే దానికోసం అద్భుతమైన జీవితానికి అభ్యంతరం చెప్తావా? నీ స్టేటస్‌ని, నీ గొప్పదనాన్ని

* * *

భర్త గురించి ఎంతో గొప్పగా ఊహించుకుంది. ఊహలకి తగ్గట్టే వున్న భర్తను చూసి ఎంతో మురిసిపోయింది. అతనూ అంతే. అందమైన భార్యను పొందినందుకు ఎంతో గర్వపడ్డాడు.

* * *



, ఆమె వంక ఎన్నో జతల కళ్లు ఆరాధనగా చూసేవి!

కానీ ఆమెకు దగ్గిరగా వెళ్లడానికి సాహసించక పోవడానికి అతి పెద్ద కారణం ఆమె అన్నగారు.

ఆమెని అలా ఆరాధించిన వాళ్లల్లో పార్థసారధి ఒకడు. అయితే అందరిలా అతను వెకంజ వేయలేదు — పెద్ద లైనే వేశాడు. అతని తల్లిదండ్రులు ఆమె ఇంటికి వెళ్లి పెళ్లి కుదుర్చుకుని రాగలిగారంటే కారణం అతని ఉద్యోగం. అప్పటికే అతను ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఎప్పటికైనా ఆమెనో ఇంటిదాన్ని చెయ్యాలి కాబట్టీ, అబ్బాయిలో తిరస్కరించాల్సిన కారణాలేం లేవు కాబట్టీ వాళ్ల పెళ్లి సులభంగానే జరిగిపోయింది.

ఆమె కొంచెం భావుకత వున్న అమ్మాయి. తన భర్త గురించి ఎంతో గొప్పగా ఊహించుకొంది. ఊహాలకి తగ్గట్టే వున్న భర్తను చూసి ఎంతో మురిసిపోయింది. అతనూ అంతే, ఇంత అందమైన భార్యని పొందినందుకు ఎంతో గర్వపడ్డాడు— మొత్తానికి 'అందమైన పొదరిల్లు' మా ఇల్లు'' అన్నట్లు సాగిపోయేది వాళ్ల కాపురం—
ఆ సాయంత్రం విమల్‌పాండే
వాళ్లని కలపకపోతే—
చాలా కాజ్‌వల్‌గా జరిగిందది.
ఆరోజు తన పై ఆఫీసర్
కూతురి పెళ్లి రిసెప్షన్‌కి భార్యని
తీసుకెళ్లాడు పార్థసారధి.
సహజంగానే చాలామంది కళ్లు ఆమె
మీద పడ్డాయి.

చాలామంది పార్థసారధి అదృష్టానికి పొగిడేసారు కూడా— సిగ్గుపడి ఆమె తలవంచుకొంటే, అతను గర్వంగా ఆమె చేతిని నిమిరాడు.

పార్టీ పగంటి హడావిడి మొదలైంది.

ఎవరో చెప్పారు హిందీ సినిమా రంగంలో మకుటంలేని మహారాజు దర్శక నిర్మాత విమల్‌పాండే వస్తున్నాడని. అతను పెళ్లికొడుక్కి దగ్గిర బంధువు. పార్టీలో ఓ పావుగంట మాత్రమే వుంటానని ముందుగానే ఒప్పందం కుదుర్చుకొని (అదీ ఆ ఊర్లో ఆరోజు షూటింగ్ నిమిత్తం రాబట్టీ) వస్తాడని — అతనెంత బిజీయో తెల్సు కాబట్టీ అదే మహాభాగ్యమనుకొన్నారు—

అతను రావడమే అక్కడ సీన్ మారిపోయింది. అదో పెళ్లి రిసెప్షన్‌లా లేదు — ఆటోగ్రాఫ్ తీసుకొనేవాళ్లు, అతన్ని మరింత దగ్గరగానే చూడాల



మనుకునే వాళ్లు, అంత డీసెంట్ పీపులూ ఒక్కసారి తొపత్రయపు తొక్కిసలాటలో పలిగిపోయారు. అదంతా వింతగా చూస్తోందామె.

అతనొచ్చి అప్పుడే పది నిముషాలయిపోయాయి — ఇంకా ఐదు నిమిషాలు మాత్రమే ఉన్నాయని అతని సెక్రటరీ గుర్తు చేస్తున్నప్పుడే అతని దృష్టి పడిందామె మీద.

అతని గుండె ఒక్కసారి కలుక్కుమంది — అతనిలోని దర్శకుడు చటుక్కున మేల్కొన్నాడు. అరే ఇన్నాళ్లూ సినీ పరిశ్రమ ఎంతటి సౌందర్యాన్ని మిస్ అయింది? చాలా విచారంగా అన్పించిదతనికి — ఇప్పటికైనా కనుక్కొన్నందుకు కొంచెం ఆనందంగా అన్పించి అసంకల్పితంగా ఆమె దగ్గరకు నడిచాడు విమల్‌పాండే!

''యూ ఆర్ వెరీ బ్యూటిఫుల్'' — చాలా సినిమాటిక్‌గా చెప్పాడతను.

ప్లేట్‌లో అన్నం వేసుకోబోతున్న ఆమె చెయ్యి వణికింది.

"వై డోన్ట్ యూ కమ్ ఇన్ టు ఫిల్మ్ వరల్డ్"?

ప్రక్కనున్న పార్థసారధికి పొలమారింది. ఇంక తప్పదని "ఐ యామ్ పార్థసారధి. షి ఈజ్ మై వైఫ్..." పక్కనుంచీ పొడుచుకొచ్చిన చెయ్యిని విసుగ్గా షేక్‌చేసి, సో వాట్ అన్నట్లు ఓసారి పార్థసారధి మొహంలోకి చూసి.

'టెల్ మిసెస్ పార్థసారధీ — ఆర్యూ ఇంట్రస్టెడ్?" అడిగాడు విమల్‌పాండే!

ఆమెకు అతను అడుగుతున్నది అర్థం కాగానే, చెప్పింది "సారీ" అని — కూర వడ్డించుకోవడంలో నిమగ్నమైపోయిన తమనే చూస్తున్న అతను తెప్పరిల్లి పార్థసారధి వైపు చూశాడు.

"ఇఫ్ యూ ఆర్ ఇంట్రస్టెడ్ ప్లీజ్ మీట్ మీ" — అంటూ తన హోటల్ పేరు, ఏ సూట్‌లో ఉంటాడో సెక్రటరీతో చెప్పించి బయటకు నడిచాడు విమల్‌పాండే!

కలో? నిజమో? అర్థంకాక పార్థసారధి అచేతనంగా నిలబడిపోయాడు.

ఆ రాత్రి భార్యాభర్తల మధ్య మొదటిసారి వాగ్యుద్ధం జరిగింది.

ఆమె కల — చిన్న యిల్లు, తను, తన భర్త, ముద్దుగా ఇద్దరు పిల్లలూ అంతే. మనిషి జీవితం ఆనందంగా సాగిపోవడానికి సంతృప్తి ముఖ్యమని ఆమె ఉద్దేశ్యం. ప్రస్తుతం ఆమె జీవితం ఆమెకు చాలా సంతృప్తిగా వుంది. అది చాలు అంటుందామె.

అదృష్టం తలుపు తట్టినప్పుడు తలుపు తెరువక పోవడం అవివేకమంటాడు అతను.

సినిమాల్లో నటిస్తే మాటలా? లక్షలకు లక్షలు — తన ఉద్యోగంలో రిటైరయ్యేనాటికి కూడా కూడబెట్టలేనంత డబ్బు, కేవలం కొన్ని నెలల్లో వస్తుంది — అక్కడే అతను టెంప్ట్ అవుతున్నాడు—

... సిన్మా ... వచ్చువెళ్తారు. జీవితమంటే భర్త, పిల్లలు ఇంతవరకే పరిమితం కాదన్నాడు — పేరు, ప్రఖ్యాతులు, సంఘంలో పరపతి ఇవన్నీ చాలా ముఖ్యమన్నాడు—

... ... ఆమె భర్తగా తనకి ... — ఇన్ని చెప్పిన అతను ... విమల్‌పాండేని కలుస్తున్నట్లు మాత్రం చెప్పలేదు. భర్త ప్రాధేయపడుతుంటే, అతని సంతృప్తికోసం బలవంతంగా ఒప్పుకొన్న ఆమెకు తెలీదు, డబ్బు వ్యామోహంలో పడిన భర్త ఇంకెంత హీనంగా ప్రవర్తించబోతున్నాడో!

ఆ రోజే ఆ ఊరిలో తన షూటింగ్ పూర్తి చేసుకు వెళ్లిపోయేలోపు, విమల్‌పాండే ఇన్‌డైరెక్టుగా ఆమె భర్తద్వారా ఆమెని ఒప్పించడంలో సఫలీకృతుడయ్యాడు. రేపటితో షూటింగ్ పూర్తవుతుందనగా ఆరోజు కల్సుకొన్న పార్థసారధితో అన్నాడు విమల్ పాండే—

"నువ్వు చాలా అదృష్టవంతుడివోయ్" (రోజా ... వలనో. లేక అతని భార్యకి తనకి మధ్యన ... వుండటం వలనో, నవ్వు అనేంత వచ్చేసింది).

"అంత అందమైన అమ్మాయి నీకు భార్యకావడం — ఆఫ్‌కోర్స్ విశాల హృదయుడివి కూడా! ఆ సౌందర్యాన్ని కేవలం నీకు మాత్రమే పరిమితం చెయ్యకుండా, ప్రపంచానికి పరిచయం చెయ్యడానికి కూడా పర్మిషన్ ఇచ్చావు— బాగానే వుంది— ఇఫ్ యూ డోన్ట్ మైండ్ — ఓ విషయం ఫ్రాంక్‌గా అడుగుతాను — ఏమనుకోకూడదు మరి — అదే నీ భార్య అందాన్ని కాస్తంత దగ్గరగా పరిశీలించాలని వుంది — శిల్పి శిల్పాన్ని తడిమి చూడడంలో తప్పులేనట్లుగా, ఓ రకంగా నేనూ ఆమెను సినీరంగంలో శిల్పంగా మలచబోయేవాడ్నిగా, ఎంత జస్ట్ ఓ నైట్ చాలు — మా యిద్దరికీ ఓ అవకాశం కల్పిస్తే నీకు మంచి పారితోషికం వుంటుంది— సారీ నీ భార్యకి ఇలా విలువకడ్తున్నానని అపార్థం చేసుకోకు, నీ సహృదయతకి ఓ కానుక మాత్రమే అది"—

గొంతులో జారిన విస్కీ మండిస్తుంటే ఉలిక్కిపడ్డాడు పార్థసారధి. శిల్పి, శిల్పం అంటూ అతను చెప్పకపోయినా అర్థం అయివుండేది— కానీ ఏ మూలో మిగిలిపోయిన ఓ సున్నితమైన భావం కొంచెంసేపు విలవిలలాడింది. అదీ కొన్ని క్షణాలే—

రంగుల ప్రపంచం కళ్లముందు ఊరిస్తుంటే మత్తుగా బుర్రఊపాడు పార్థసారధి—

అదిగో దాని ఫలితమే ఈ మొదటి సన్నివేశం.

★★★

ఆలోచించుకోమని బయటికి వెళ్లిపోతున్న భర్తను చూస్తున్న ఆమె మొహం భావరహితంగా వుంది.

తన భర్త, తన జీవిత సహచరుడు ఆ విధంగా మాట్లాడగలడనిగానీ, కనీసం అలాటి వూహని



**ఆవిడ**


"రాత్రి మీ యింట్లో దొంగలు పడ్డారట కదా ఏమేం ఎత్తుకుపోయారు"

"మా ఆవిడ్ని"

"అదేంటి"

"ఇంట్లో ఉన్న బంగారమంతా మా ఆవిడ వంటి మీదే ఉంది మరి"

—సి హెచ్.వి.వి.ఎస్.మూర్తి (కొమరగిరిపట్నం)





**మంచి అబ్బాయి**

"మేం అరవైశాతం పాడితే — అతను మాటిరవై శాతం చేస్తాడండి తెరమీద. అందుకే అతని పాటలు స్టేజి మీద పాడడం కష్టం.విఘ్నేశ్వరుడిలా ముందొచ్చి కూచున్నాడతను. ఏం తప్పు పట్టుకుంటాడోనని భయం. పట్టుకోడు లెండి. అతను చాలా మంచి అబ్బాయి..."

(ఈ మాటలు: ఎస్పీ బాలసుబ్రమణ్యానివి. మంచిఅబ్బాయి: చిరంజీవి)

— మణమానస్





తప్పు

"ఆటో డ్రైవర్ని పెళ్లి చేసుకున్నది తప్పయిపోయిందే! సరళా' అంది లలిత.

"ఏమే! ఏం జరిగింది?"

"కట్నం పైన ఏదైనా వేసి ఇస్తేగాని శోభనం గదిలోకి రాడట. .." చెప్పింది లలిత.

—బివన్నార్, శీనుబాబు, (మద్రా ను)

భరించగలడనిగానీ ఆమె అనుకోలే — తన పరిధిలో గువ్వలా ఒదిగివున్న ఆ ఒక్కసారి బాణం దెబ్బతిన్నట్లు విలవిలలాడింది-

"నేస్తం మవ్వాస్తావని, నిన్ను చ ి నా చుట్టూ క్రమ్ముకొన్న చీకటి పరిగెత్తి పారిపో ందని,

చటుక్కున కాళ్లమీద పడ్డ ె లేత వెన్నెల కిరణాలతో ఉక్కిరి బిక్కిరి అవుతా )

ఏ కమ్మని కలలోనో అస్పష్టమైన భావంగా విన్నూహించుకుంటూంటే

చిటికెన వేలు పట్టుకొని నాతో ఏడడుగులూ నడిచినట్టే నడిచి,

ఎనిమిదో అడుగులో నన్ను అ ః:పాతాళానికి తోసేస్తావని

ఏ తెల్లవారు జాము కలా నన్ను ొచ్చరించలేదే?"

ఆవేదనతో నలిగిపోతున్న మనసు ు, మూగగా ఓదారుస్తున్న కన్నీరు

అప్పటిదాకా తన బరువు బాధ్య తను చూసిన అన్నయ్యలకి, మళ్లీ పెళ్లి భారం అవ ం ఇష్టంలేని ఆమె అప్పుడే ఓ నిర్ణయానికొచ్చింది

***

విశాలమైన రూమ్ — ఖరీదైన ఫర్నిచర్, మత్తుగా ే పరిమళం స్టీరియోలోంచి మూలుగు తున్న పాశ్చాత్య సంగీతం.

ఆ చివర ఫోంబెడ్ మీద సిల్క్ బట్టల్లో విమల్ పాండే, ఎదురుగా సోఫాలో ఒదిగి కూర్చున్న ఆమె—

అప్పుడు సమయం రాత్రి తొమ్మిది గంటలు

అంతకు పావుగంట క్రితమే, ఆమెను జాగ్రత్తగా తీసుకొచ్చి ఆమె భర్త విమల్ పాండేతో ఎంత జాగ్రత్తగా మసలుకోవాలో చెప్పి మరీ వెళ్లాడు

ఆమెతో చాలా మర్యాదగా మాట్లాడాడు విమల్ పాండే — ఏభై రెండేళ్ల అతని వయస్సు, సినీరంగంలో అతని అనుభవం, ఎవరితో ఎలా డీల్ చెయ్యాలో నేర్పాయి. అతనికి తెల్సు — ఆమె ఆ రూంలో అడుగుపెట్టిందంటేనే తన ప్రతిపాదనకు ఆమె ఒప్పుకొందని— కాదు ఆమె భర్త ఒప్పించి వుంటాడని — అదంతా తనకనవసరం, వచ్చింది అంతే చాలు.

లైటర్‌తో అతని సిగరెట్ వెలిగించుకోబోతోం టే నోరు విప్పిందామె.

"మీరు నన్ను పెళ్లి చేసుకుంటారా?"

ఉలిక్కి పడ్డాడతను.

తలెత్తకుండానే చెప్పిందామె—

"ఆయన జీవితాంతం నాకు రక్షణ కల్పిస్తానని, నాకు ఆర్తిగా తోడు, నీడగా వుంటానని నలుగురిలో పెళ్లి పేరుతో వాగ్దానం చేసిన నా భర్త, కేవలం డబ్బుకోసం, ఇంకో పరాయి మగాడితో ఓ రాత్రి గడపడానికి సైతం అంగీకరించాడు. ఇంక నాకు భద్రత ఎక్కడిది? భర్తే భార్య పతనానికి సిద్ధపడితే నేనెక్కడికి పోవాలి?

ఎప్పుడైతే అతని దగ్గర నాకు అభద్రతా భావం కలిగిందో ఆ క్షణంనుండే అతను నాకు భర్త కాదు, కాలేదు— భర్తంటే భార్య భారాన్ని స్వీకరించేవాడు, బజారుకీడ్చేవాడు కాదు — ఇప్పుడు చెప్పండి మీరైనా నాకు నీడనిస్తారా? ఆ తర్వాత మీరు చెప్పినట్టే ఆడతాను — సారీ నటిస్తాను"—

గుండెలోంచి తన్నుకొస్తున్న దుఃఖం మాటనూ మాటనూ మింగేస్తూంటే, అతని వయస్సునుగానీ, అందవికారాన్ని గానీ చూడటంలేదు ఆమె. కేవలం కసి, ఉక్రోషం — ఇన్నాళ్లూ మనసులేని భర్తని అమాయకంగా ప్రేమించిన తనమీద తనకే ఆమెకు కల్గిన అసహ్యం, ఆమెచేత అన్ని మాటలు అనిపించాయి—

అతనో క్షణం నిశ్చేష్టుడై పోయాడు — ఆమె అలా అడుగుతుందని ఊహించలేదు.

ఎప్పుడో భార్యనుండి వేరయిపోయిన అతనికి మళ్లీ పెళ్లి చేసుకోవాలన్న ఆలోచన ఎప్పుడూ రాలేదు—

తీరాల్సిన అవసరాలు తీరిపోతోంటే పెళ్లి అనే ఊహ కూడా అనవసరం అతనికి—


ఒకవేళ ఇప్పుడు చేసుకొందామనుకొన్నా అభ్యంతరం లేదు — అతనిలోని వ్యాపారవేత్త, మగాడూ కలిసి ఆలోచించుకొన్న రెండు నిమిషాలతర్వాత తెలిపాడు తన అంగీకారాన్ని—

ఫలితంగా తెరలేస్తే మేకప్ వేసుకొని ప్రేక్షకుల కోసం నటిస్తోంది.

తెరవేస్తే మనసు చంపుకొని విమల్ పాండేతో జీవిస్తోంది.

ఆమె భర్త మాత్రం ఊహించని ఈ పరిణామంతో పిచ్చివాడై — ఆమె నటించిన వాల్‌పోస్టర్‌లు చూస్తూ ఈమె నా భార్యే అని అరుస్తూ జుట్టు పీక్కుంటూ వుంటాడు—

*






తన్నులే తన్నులు

ే క్షించుకొని... తన్నించుకొని పిసిగెత్తి
. నాగాని తన్నే ఛాన్స్ వస్తే ఎంత
ా వుందో అంటున్నాడు బాబుమోహన్
. నైనా తన్నులలో ఒక్కొంటి ఒకటే
. లు బాబు అంటున్నాడు
 ్కుంటాయా!

— 

